# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక

తిరుపతి నెల్లూరు

బుధవారం 1 నవంబర్ 2023 పేజీలు : 6










లుంగీ డ్యాన్స్ స్టెప్పులు వేసిన పాశం

## సత్యమే.. గెలిచింది..

మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుకు బెయిల్ రావడంపై ఏపీతో పాటు తెలంగాణ, యావత్ దేశం ఆనందంగా ఉందని చివరకు న్యాయమే గెలిచిందని మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ అభిప్రాయపడ్డారు. బా బెయిల్ లభించిన నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ 53రోజుల నిర్బంధం తర్వాత బాబు బయటకు వస్తున్నారని, ఆయనకు నచ్చిన ఆస్పత్రిలో వైద్యం చేయించుకోవచ్చంటూ కోర్టు తీర్పునిచ్చినట్టు తెలిపారు.

2

## శ్రీవారికి... కార్తీక శోభ!



- నవంబరు 20 నుండి కార్తీక దీపోత్సవాలు

4




## ధరల మంట... పేదోడి తంటు..!

- ఏం కొనేటట్టు..ఏం తినేటట్టు లేదు
- పండ్ల నుంచి మటన్ వరకు పెరుగుదల
- నిత్యావసరాల ధరలకు రెక్కలు
- డ్రైఫ్రూట్స్ ప్రియం.. రెండు యాపిల్స్ రూ.100
- నేడు ఉన్న ధరలు రేపు ఉండటం లేదు
- సీజనల్ పండ్లు అందనంత ఎత్తులో...
- 30 గుడ్లు రూ. 180కి పెరుగుదల

2

ఉల్లి కోసినా ఘాటె... కొన్నా ఘాటు అన్నట్లే ఉంది. ఉల్లిపాయలు కొనాలంటేనే వాటి ధర ఘాటుకు కన్నీళ్లొస్తున్నాయి. ఒక్కసారిగా పెరిగిన ఉల్లి ధరతో సామాన్యులు హడలిపోతున్నారు. చాలా చోట్ల కిలో ఉల్లి ధర రూ. 60ను చేరుకుంది.న నెల్లూరు తిరుపతి జిల్లాలో ఉల్లి ధరలు ఒక్కసారిగా పెరిగిపోయాయి. నెలరోజుల క్రితం రూ. 20ఉన్న ఉల్లిధర... ప్రస్తుతం ధర మంట పుట్టిస్తోంది. కిలో ఉల్లి రూ. 60 నుంచి రూ.90లకు పలుకుతోంది. ఈ ధరలు రానున్న రోజుల్లో మరింత పెరిగే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు అంటున్నాయి.మ్నెన్నటి వరకు టమాట ధరలు దేశ వ్యాప్తంగా బెంబేలెత్తించిన సంగతి తెలిసిందే. కిలో టమాట ఏకంగా రూ.250లకుపైగా పలికింది. ఇప్పుడు ఉల్లి కూడా అదే బాట పట్టింది. ఉల్లి ధరలు ఘాటెక్కిస్తున్నాయి. ప్రస్తుతం కిలో ఉల్లి రూ. 60నుంచి 90 దాకా పలుకుతోంది.

నెల్లూరు బ్యూరో ప్రతినిధి ( ప్రశ్న న్యూస్)

6



మాట్లాడుతున్న మాజీమంత్రి నారాయణ

4

## రానున్నది టీడీపీ ప్రభుత్వమే

- నెల్లూరులో బీఎల్‌వోలు, టీడీపీ శ్రేణులకు దిశానిర్దేశం
- 2024లో గెలుపే లక్ష్యంగా ప్రతి టీడీపీ కార్యకర్త సైనికుల్లా పని చేయాలని పిలుపు
- నెల్లూర గోమతినగర్‌లో భారీగా బాణాసంచా కాల్చి సంబరాలు చేసిన టీడీపీ శ్రేణులు
- మాజీ మంత్రి పొంగూరు నారాయణ

## ఓజిలిలో టీడీపీ శ్రేణుల సంబరాలు

- ఓజిలిలో భారీగా టపాకాయలు పేల్చిన టీడీపీ నేతలు
- నిజం గెలిచిందంటూ.. మిఠాయిలు పంచుకున్న టీడీపీ
- బాబుకు బెయిల్ రావడంతో నేతల్లో సంబరాలు






# ధరల మంట పేదోడి తంట

**నెల్లూరు బ్యూరో ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** సహజంగా ఉల్లిగడ్డ కోస్తుంటే కన్నీళ్లు పెట్టుకుంటారు. కానీ ప్రస్తుతం వాటిని కొనాలంటే కన్నీళ్లు పెట్టుకునే పరిస్థితి నెలకొంది. మొన్నటి వరకు టమాట వంతు కాగా.ఇప్పుడు ఉల్లిగడ్డ వంతు వచ్చింది. రోజు రోజుకు ఉల్లిగడ్డ ధర పైపైకి ఎగబాకుతుండటంతో సామాన్యులు బెంబేలెత్తుతున్నారు. కేవలం నెల రోజుల వ్యవధిలోనే ఉల్లి ధరలు రెండు రెట్లకు పైగా పెరగటమే అందుకు కారణం. ప్రస్తుతం హైదరాబాద్‌లో కేజీ ఉల్లి రూ. 80 వరకు పలుకుతోంది. హెూల్‌సేల్ దుకాణాల్లో రూ. 60-70 పలుకుతుండగా. చిల్లర వ్యాపారులు కేజీ రూ. 80 చొప్పున విక్రయిస్తున్నారు. దీంతో సామాన్యులు ఉల్లిని కొనాలంటే భయపడుతున్నారు. ఈ ధరలతో వాటిని కొనలేం.. తినలేం అని చెబుతున్నారు.ఈసారి ఆలస్యంగా రుతుపవనాలు రావడంతో ఇలాంటి పరిస్థితి నెలకొందని నిపుణులు అంచనా వేస్తున్నారు. వర్షభావ పరిస్థితుల కారణంగా ఉల్లి పంటపైనా తీవ్ర ప్రభావం పడిందని చెబుతున్నారు. కొత్త ఉల్లి పంట మార్కెట్‌లోకి ఇంకా రాకపోవడంతో ధరలు భారీగా పెరుగుతున్నాయని పేర్కొన్నారు. వర్షాకాలంలో కర్ణాటక రైతులు ఉల్లి పంటను అధికంగా పండిస్తుంటారు. అయితే గత కొన్నేళ్లుగా సకాలంలో వర్షాలు కురవకపోవటంతో రైతులు తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నారు. ఈసారి రుతుపవనాల ఆలస్యం కావడంతో క్షేత్రస్థాయిలో రైతులు ఉల్లి సాగుపై పెద్దగా ఆసక్తి చూపటం లేదు. అకాల వర్షాలు, వర్షాభావ పరిస్థితుల కారణంగా సాగు చేసిన వేల హెక్టార్ల ఉల్లి పంట చేతికి అందకుండా పోవటంతో అది ధరలపై ప్రభావం చూపింది.

## మొన్న టమోటా.. నేడు ఉల్లి దూకుడు

ఇటీవల వరకు టమోటా ధరలు రోజువారీగా పెరుగుతూ వినియోగదారులకు చుక్కలు చూపించగా నేడు ఆ పరిస్థితి ఉల్లిపాయ తీసుకుంది. టమోట ధరలు తగ్గి అందుబాటులోకి రాగా ఉల్లిపాయ ధరలు రోజురోజుకు పెరుగుతున్నాయి. మొన్నటి వరకు మూడు కిలోలు రూ.100కే విక్రయించగా ప్రస్తుతం రెండు కిలోలు కూ డా రాని పరిస్థితి నెలకొన్నది. పెరిగిన ధరలు ప్రజలకు మోయలేని మారాయి. అతి తక్కువ రోజుల్లోనే అమాంతం ఉల్లిపాయ ధరలు పెరిగినా ప్రభుత్వం పట్టించుకోవడంలేదన్న విమర్శలున్నాయి. దీంతో మార్కెట్లో ఉన్న ఉల్లిపాయలు బ్లాక్ మార్కెట్కు తరలిపోయాయి. ఈ పరిస్థితుల్లో డిమాండ్ పెరగడంతో ధరలకు రెక్కలు వచ్చాయి.

# సత్యమే గెలిచింది..

▶▶ మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్



**గూడూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** చివరకు న్యాయమే గెలిచిందని, అయినా సరే జగన్ మోహన్ రెడ్డి కక్ష్య సాధింపుగా చంద్రబాబుపై మరో కేసు పెట్టారని మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ అన్నారు. టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు కి మధ్యంతర బెయిల్ రావడంతో గూడూరు టవర్ క్లాక్ సెంటర్లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఆనంతరం మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ,కార్యకర్తలు,అభిమానులు , భారీ సంఖ్యలోపాల్గొనిమిఠాయిలుపంచుతూఅంబరాన్నింటిన సంబరాలు.లుంగీ డాన్స్ పాటకి మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ బాబు విడుదలైన సందర్భంగా ఉత్సాహంతో ఉరకలేస్తూ ఓ రేంజ్ లో డాన్స్ ఇరగదీశారు. ఆయనకు సపోర్టుగా నాయకులు లుంగీ డాన్స్ పాటకి డాన్స్ వేసిఅదరగొట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు కి బెయిల్ రావడం పై నాయకులు కార్యకర్తలతో కలసి మంగళవారం పట్టణంలోని టవర్ క్లాక్ సెంటర్ నందున్న డా.బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహం నకు పూలమాల వేసి నివాలర్పించడం జరిగిందని ఆయన తెలిపారు.ఎప్పటికైనా ధర్మమే గెలుస్తుందని ఈ రోజు న్యాయ స్థానం ఇచ్చిన బెయిల్ పై స్పష్టమైనది.న్యాయ వ్యవస్థ పై పూర్తిగా నమ్మకం ఉందని ఎవరు ఎన్ని కుట్రలు పన్నిన ఈ కేసులు కూడా రాబోయే రోజులలో కొట్టివేయడం జరుగుతుందని అన్నారు.ఈ కక్ష సాధింపు చర్యలతో అక్రమ కేసులతో వేదిస్తున్న ఈ సైకో ప్రభుత్వం కుప్ప కూలడం ఖాయం అని అన్నారు.రాబోయే రోజులలో ప్రజలు తెలుగుదేశం పార్టీ ని గెలిపించి చంద్రబాబు నాయుడు ని ముఖ్యమంత్రి చేయడం ఖాయం అని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి నెలబల్లి భాస్కర్ రెడ్డి, మండలం పార్టీ అధ్యక్షులు కొండూరు వెంకటేశ్వర్లు రాజు,పులిమి శ్రీనివాసరావు,వెంకటేశ్వర్లు రెడ్డి,జిల్లా అధికార ప్రతినిధి బిల్లు చెంచురామయ్య,పట్టణం కార్యదర్శి నరసింహులు, మస్తాన్ నాయుడు,పట్టాభి రెడ్డి, ఇశ్రాయల్ కుమార్, మహిళలు మట్టం శ్రావణి రెడ్డి, గుండాల శ్రీదేవి, సుధ, లక్ష్మి, పట్టణం నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఈ సైకో జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసినా బాబు విజయానికి డొకఉండదని బాబు కడిగిన ముత్యంలా వస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. సైకో ప్రభుత్వం బాబు మధ్యంతర బెయిల్ వచ్చిన సందర్భంలో వెంటనే ఈ ప్రభుత్వం ఆయనపై మరో కేసు నమోదు చేయించిందంటే వైసీపీ తీరు తెలుసుకోవచ్చన్నారు. స్కిలెవలెప్మెంట్ కేసుతో బాబుకు సంబంధం లేదని, లోకేష్, యాత్ర, భువనేశ్వరమ్మ, ప్రచారంతో టీడీపీ మళ్లీ ప్రజల్లోకి దూసుకుపోతోందన్నారు. చంద్రబాబు అరెస్ట్ జగన్ పతనానికి నాంది అని, బాబు జైలు నుంచి బయటకు అడుగు పెట్టిన క్షణం నుంచే వైసీపీ పతనం ప్రారంభం అవుతుందని ఆయన తెలిపారు.చంద్రబాబుపై వ్యక్తిగత కక్ష పెట్టుకుని, తప్పు లేకపోయినా కేసులు పెట్టారని ఆరోపించారు. అక్రమ కేసులతో చంద్రబాబును జైల్లో పెట్టి లబ్ధిపొందాలను సీఎం వైఎస్ జగన్ కుట్రలు కలకాలం సాగవన్నారు. 45 ఏళ్ల రాజకీయ జీవితంలో చంద్రబాబు ఒక్క తప్పూ చేయలేదన్నారు. తాను తప్పు చేయకపోవడమే కాకుండా పార్టీలో ఎవరూ తప్పు చేసినా సహించని మనస్తత్వం చంద్రబాబుది అని పాశం సునీల్ కుమార్ అన్నారు. మధ్యంతర బెయిల్పై హైకోర్టు తీర్పును రిజర్వ్ చేస్తే.రాత్రికి రాత్రే చంద్రబాబుపై లిక్కర్ కేసు పెట్టించిన సైకో వైఎస్ జగన్ అని విమర్శించారు. రాబోయే రోజుల్లో వైసీపీని బంగాళాఖాతంలో కలుపుతామని హెచ్చరించారు. హైకోర్టులో తమకు న్యాయం జరిగిందని అన్నారు. సుప్రీంకోర్టులో కూడా తమకు న్యాయం జరుగుతుందని న్యాయవ్యవస్థలపై నమ్మకం ఉందని చంద్రబాబు సీఎం అయిన వెంటనే జగన్మోహన్ రెడ్డి జైలుకు పోవడం ఖాయం అన్నారు.



ప్రజాప్రశ్న బుధవారం 1 నవంబర్ 2023



# ప్రైవేటు విద్యాసంస్థల రెన్యువల్ సమస్యలు పరిష్కరించండి

**▸▸ సజ్జలతో ఎమ్మెల్సీ పర్వత రెడ్డి భేటీ**

**నెల్లూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** విజయవాడలో ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డిని తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి కలిశారు. ఈ సందర్భంగా ప్రైవేట్ పాఠశాలల రెన్యువల్ కు సంబంధించి.. ఆన్ లైన్ లో నెల్కొని ఉన్న సమస్యలను మరియు.. ఉన్న గడువును పొడగింపు తదితర అంశాలపై సజ్జల రామకృష్ణారెడ్డితో ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి చర్చించారు. మూడు సంవత్సరాలు మాత్రమే రెన్యువల్ గుర్తింపు పొందిన పాఠశాలలకు ఆటోమేటిక్ గా 8 సంవత్సరాలు గుర్తింపు పొడిగించాలని సజ్జల రామకృష్ణారెడ్డి గారిని కోరారు. సజ్జల రామకృష్ణారెడ్డి స్పందిస్తూ.. సంబంధిత మంత్రి, అధికారులతో మాట్లాడి వీలైనంత వరకు ప్రైవేట్ విద్యా సంస్థలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని తెలియజేశారు. గురుకుల విద్యాలయాలు, సమగ్ర శిక్ష టీచర్ల కు సంబంధించిన జీతాలు పెంపుదల మొదలగు సమస్యలను కూడా సజ్జల రామకృష్ణారెడ్డి దృష్టికి తీసుకువెళ్లి.. వీలైనంత త్వరగా వీటికి పరిష్కారం చూపాలని కోరారు. దానికి ఆయన సానుకూలంగా స్పందిస్తూ.. తప్పకుండా చర్చించి పరిష్కరిస్తామని తెలియజేశారు.

# జాతీయ సమైక్యతా దినోత్సవ ర్యాలీ



**వాకాడు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** తిరుపతి జిల్లా వాకాడు మండలం బాలిరెడ్డి పాలెం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులచే జాతీయ సమైక్యతా దినోత్సవం సందర్భంగా ర్యాలీని నిర్వహించారు. ర్యాలీ కార్యక్రమంలో పాల్గొన్న వాకాడు మండల విద్యాశాఖాధికారి ఎస్ కె నసీం అలీ మాట్లాడుతూ దేశ సమగ్రతను కాపాడడంలో, స్వదేశీ సంస్థానాలను విలీనం చేయడంలో ప్రధాన పాత్రను పోషించిన దేశ ప్రధాన ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదినోత్సవం సందర్భంగా జాతి యావత్తు జాతీయ సమైక్యతా దినోత్సవం జరుపుకుంటుందని, ఈ సందర్భంగా యువతరానికి, విద్యార్థినీ,విద్యార్థులకు వారు చేసిన సేవలు గురించి తెలియజేయడం అవసరమన్నారు. జాతీయ సమైక్యతతోనే విశ్వవ్యాప్తంగా భారతీయ కీర్తి ప్రతిష్టలు ఇనుమడిస్తాయన్నారు. విద్యార్థినీ, విద్యార్థులచే నినాదాలు చేయిస్తూ ఉపాధ్యాయులు గ్రామ వీధులలో ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయురాలు జేవీఎస్ లక్ష్మి, ఉపాధ్యాయులు సిహెచ్ శ్రీనివాసులు, కే విజయలక్ష్మి, సిహెచ్ గోపి, పి బాలకృష్ణ, వి మాధవ్, శ్రీరామసేన యువకులు శేఖర్, హరీష్ రెడ్డి, శివకుమార్, రాజేష్, విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.

# అర్చక కుటుంబాలకు ఆర్థిక చేయూత



**వాకాడు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** తిరుపతి జిల్లా వాకాడు మండలం బాలిరెడ్డిపాళెం గ్రామంలోని శ్రీ పట్టాభిరామాలయంలో శ్రీ సీతారామ ధార్మిక సేవా సంస్థ ఆధ్వర్యంలో అనారోగ్య పరిస్థితులు, ఆర్థికపరమైన ఇబ్బందులు పడుతున్న మూడు అర్చక కుటుంబాలకు ప్రవాస భారతీయులు బలరామిరెడ్డి, వసంత రెడ్డిల ఆర్థిక సౌజన్యంతో వాకాడు సొసైటీ చైర్మన్ కొడవలూరు దామోదర్ రెడ్డి ఆన్లైన్ ద్వారా మీటనొక్కి 55 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందచేశారు. ఈ సందర్భంగా కొడవలూరు దామోదర్ రెడ్డి మాట్లాడుతూ ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న అర్చక, పురోహిత కుటుంబాలకు సహాయం చేయడం ముదావహమని ఈ సందర్భంగా దాతలను, ధార్మిక కార్యక్రమాలను నిర్వహిస్తున్న సంస్థ ప్రతినిధులను అభినందిస్తున్నామన్నారు. సంస్థ ప్రతినిధి దీవి అనంత బాబు మాట్లాడుతూ చెన్నై కు చెందిన సుమతమ్మ, ప్రకాశం జిల్లా కు చెందిన వినుకొండ సత్యవర ప్రసాద్, ఏలూరుకు చెందిన పి పద్మావతమ్మ ల కుటుంబాలకు దాతల దాతృత్వంతో 55 వేల రూపాయలను అందించడం సంతోషకరంగా ఉందన్నారు. అలానే దాతలు సహకరిస్తే మునుముందు కులవృత్తిని జీవనాధారంగా చేసుకుని జీవిస్తున్న అర్చకులు, పురోహితుల కుటుంబాలకు మరిన్ని కార్యక్రమాలు చేయడానికి తమ సంస్థ సిద్ధంగా ఉందన్నారు. కార్యక్రమంలో బుర్లా నరేంద్ర రెడ్డి, శ్రీరామసేన అధ్యక్ష ,కార్యదర్శులు కొడవలూరు హరీష్ రెడ్డి, పోలిపాటి శివకుమార్, తుమ్మా రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి నెల్లూరు జిల్లా టిడిపి - జనసేన పార్టీల ఆత్మీయ సమావేశం





**▸▸ హాజరైన ఇరు పార్టీల జిల్లా నేతలు**

**▸▸ అధ్యక్షత వహించిన అబ్దుల్ అజీజ్.**



**నెల్లూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** నెల్లూరు నగరంలోని జిపిఆర్ కళ్యాణ మండపంలో ఉమ్మడి నెల్లూరు జిల్లా టిడిపి – జనసేన పార్టీల ఆత్మీయ సమావేశం జరిగింది. సమావేశానికి నెల్లూరు పార్లమెంటు టిడిపి అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ సభా అధ్యక్షత వహించారు. టిడిపి సమన్వయకర్తగా మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి జనసేన పార్టీ సమన్వయకర్తగా పితాని బాలకృష్ణ లు హాజరయ్యారు. జిల్లాలో ఇరు పార్టీల మధ్య అభిప్రాయ బేధాలు లేకుండా కలిసికట్టుగా ముందుకు వెళ్లాలని నిర్ణయం తీసుకున్నారు..

## సమావేశంలో తెలుగుదేశం పార్టీ తరపున

మాజీ మంత్రివర్యులు సోమిరెడ్డి చంద్రమోహన్రెడ్డి, పొంగూరు నారాయణ తిరుపతి పార్లమెంటు అధ్యక్షుడు నరసింహ యాదవ్, వెంకటగిరి, నెల్లూరు రూరల్ శాసనసభ్యులు ఆనం రామనారాయణరెడ్డి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి నెల్లూరు పార్లమెంట్ టిడిపి ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి, మాజీ కేంద్ర మంత్రివర్యులు పనబాక లక్ష్మి, వెంకటగిరి, ఉదయగిరి, గూడూరు, సూళ్లూరుపేట, కావలి నియోజకవర్గం ఇన్చార్జిలు కురుగొండ్ల రామకృష్ణ బొల్లినేని రామారావు, పాశం సునీల్ కుమార్, నెలవుల సుబ్రహ్మణ్యం, మాలేపాటి సుబ్బానాయుడు, రాష్ట్ర టిడిపి ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చంచల్ బాబు యాదవ్, రాష్ట్ర కార్యదర్శులు కంభం విజయరామిరెడ్డి, బొమ్మి సురేంద్ర, దావా పెంచలరావు, జెన్నీ రమణయ్య మొగలి కల్లయ్య, నెలబల్లి భాస్కర్ రెడ్డి, బొమ్మన శ్రీధర్ దొడ్డపనేని రాజానాయుడు, బొబ్బారి వెంగళరావు, రాష్ట్ర వైద్య విభాగం అధ్యక్షులు జడ్ శివప్రసాద్, ఎమ్మెల్సీ కంటెస్టెడ్ కాండేట్ వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి, తిరుపతి పార్లమెంటు ప్రధాన కార్యదర్శి వేనాటి సతీష్ రెడ్డి టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పాల్గొన్నారు. సమావేశంలో జనసేన పార్టీ తరపున చెన్నారెడ్డి మనుక్రాంత్ రెడ్డి, వేరులపాటి అజయ్ కుమార్, దుగ్గిశెట్టి సుజయ్ బాబు, కొట్టే వెంకటేశ్వర్లు, సుందర్ రామిరెడ్డి, కృష్ణారెడ్డి, గుణుకుల కిషోర్, శ్రీమంతుల కిషోర్, అజయ్ బాబు, మాధురి, ఉదయ్ కిరణ్, చంద్రశేఖర్ రెడ్డి, జగదీశ్ రెడ్డి, కోల విజయలక్ష్మి, షేక్. ఆలియా, షేక్. కరీం, అలహరి సుధాకర్, పబ్బా సాయి, రిషికేష్ సుదీర్, చంద్రశేఖర్ క్రాంతి కుమార్, పుల్లయ్య, ఇంద్రవర్ధన్, కాశీ రావు, రవీంద్ర, సత్యనారాయణమూర్తి, తిరపత్య, వెంకట్రావు, వేణుగోపాల్ నాగరాజు, నలిశెట్టి శ్రీధర్, సురేష్, నారాయణ, రహీం, మల్లికార్జున్, గూడూరు వెంకటేశ్వర్లు, తోట కృష్ణయ్య, రాధమ్మ, అనిల్, హరి రెడ్డి, శ్రీనివాసులరెడ్డి, మున్వర్ భాష, నక్క శివకృష్ణ, ఉయ్యాల ప్రవీణ్, గోపి, రాజా, కిరణ్ పాల్గొన్నారు.

# గెలిచిన ప్రజాపోరాటం

**▸▸ చంద్రబాబుకు బెయిల్ మంజూరు హర్షం వ్యక్తం చేసిన మాజీ మంత్రి నారాయణ**

**▸▸ ప్రజాధరణతో 2024లో ప్రజాస్వామ్య టీడీపీ ప్రభుత్వ విజయం ఖాయం**

**నెల్లూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడుకు మధ్యంతర బెయిల్ మంజూరు కావడం పట్ల మాజీమంత్రి వర్యులు, నెల్లూరు నగర నియోజకవర్గ అధ్యక్షులు పొంగూరు నారాయణ హర్షం వ్యక్తం చేశారు. మంగళరం నెల్లూరు నగరంలోని జీపీఆర్ కళ్యాణమండపంలో నిర్వహించిన టీడీపీ – జనసేన పార్టీల సమన్వయ కమిటీల ఆత్మీయ సమావేశంలో మాజీ మంత్రి నారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబుకు బెయిల్ మంజూరుపై సంతోషం వ్యక్తం చేశారు. బాబు ఆరోగ్యపరిస్థితుల నేపథ్యంలో హైకోర్టు సరైన నిర్ణయం తీసుకుందన్నారు. ఎప్పటికైె ధర్మమే గెలుస్తుందన్నారు. ప్రజాపోరాటం గెలిచిందని తెలిపారు. కోట్లాది ప్రజల కోసం రేయింబవళ్ళు పని చేసిన ప్రజానేతకు మధ్యంతర బెయిల్ రావడం మన మొదటి గెలుపునకు సంకేతమన్నారు. త్వరలో రెగ్యూలర్ బెయిల్ కూడా వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కచ్చితంగా 2024 ఎన్నికల్లో ప్రజాస్వామ్య టీడీపీ ప్రభుత్వం విజయఢంకా మోగిస్తుందన్నారు.



ప్రజాప్రశ్న బుధవారం 1 నవంబర్ 2023

# అంతిమ విజయం టీడీపీదే





- తెదేపా యువ నాయకులు హరికృష్ణ
- అధర్మం ఓడింది న్యాయం గెలిచింది.
- రాబోయే ఎన్నికల్లో చంద్రన్న సీఎం అవుతాడు.
- రాష్ట్రానికి మంత్రిగా సునీల్ అన్న వస్తారు.
- తెదేపా సీనియర్ నాయకులు హరికృష్ణ



**గూడూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** అధర్మం ఓడింది చివరికి న్యాయమే గెలిచిందని యుద్ధం ఇకపై మొదలవుతుందని తెదేపా సీనియర్ నాయకులు హరికృష్ణ అన్నారు. మంగళవారం చంద్రబాబుకు హైకోర్టు మధ్యంతర బెయిల్ ఇవ్వడంత తేదేపా నాయకులు హరికృష్ణ సంబరాలు చేసుకున్నారు. ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి కుటుంబ సభ్యులతో కోలాహలంగా టపాసులు పేల్చి పెద్ద ఎత్తున సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయం గెలిచింది.అన్యాయం ఓడిందని ఈశుభ సందర్భంగా సంబరాలు



చేసుకున్నారు. అక్రమ కేసులో తెదేపా అధినేత చంద్రబాబు నాయుడును అరెస్టు చేయించి న్యాయానికి అధికార వైకాపా సంకెళ్లు వేయించి ందన్నారు. ఇప్పుడు అన్యాయంపై న్యాయం గెలిచి చంద్రబాబు నాయుడుకు బెయిల్ వచ్చిందని, త్వరలో కేసు సైతం నిలవదని పేర్కొన్నారు. రానున్న 2024 ఎన్నికల్లో వైసిపికి ఓటమి ఖాయమని తేదేపా విజయం సాధిస్తుందని ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు వస్తారని గూడూరు నియోజకవర్గానికి సునీల్ అన్న ఎమ్మెల్యేగా వచ్చి మంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తారని ఆయన తెలిపారు.స్కిల్ డెవలప్ మెంట్ స్కీం కుంభకోణం కేసులో చంద్రబాబు నాయుడు అక్రమంగా ఇరికించారని ఆయన 45 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ చరిత్రలో ఏ తప్పూ చేయలేదన్నారు.ఇప్పటి వరకూ ఆయన రాజకీయ చరిత్రలో ఏ తప్పు చేయలేదు. భవిష్యత్ లోనూ ఆయన ఏ తప్పు చేయరని స్పష్టం చేశారు. ఆయన కష్టంలో ఉన్నప్పుడు రోడ్డు మీదకు వచ్చి సంఘీభావం అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. 52 రోజులుగా ఆయన కుమద్దతు తెలిపారు. ఏపీలో, తెలంగాణలో, విదేశాల్లో మద్దతు తెలిపారు ఆయన తెలుగు రాష్ట్రాలకు ఓ బ్రాండ్ అని ఆయన కు సంఘీభావం తెలిపిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# రానున్న టీడీపీ ప్రభుత్వమే : మాజీ మంత్రి నారాయణ







**నెల్లూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** నెల్లూరునగరం గోమతి నగర్ లోని నారాయణ క్యాంప్ ఆఫీసులో మాజీ మంత్రివర్యులు, నగర నియోజకవర్గ టీడీపీ అధ్యక్షులు పొంగూరు నారాయణ ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం వార్డు ప్రెసిడెంట్ ,బూత్ కన్వీనర్లు, బిఎల్ఏలతో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మాజీ మంత్రి నారాయణ, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి ఓటర్ వెరిఫికేషన్ గురించి విస్తృతంగా ప్రణాళికలను బీఎల్ఏ, టీడీపీ శ్రేణులకు వివరించారు. 18 ఏళ్ళు వయస్సు నిండిన వారిని గుర్తించి యాడ్ చేయాల్సిన ఓటర్లు, డెత్ అయినా ఓటర్లు, డబుల్ ఎంట్రీ అయిన ఓటర్లను పరిశీలించాలని సూచించారు. న్యాయబద్ధంగా రానున్న ఎన్నికల్లో పోటీకి టీడీపీ సిద్ధమవుతుందన్నారు. 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపు కొరకు అహర్నిశలు పాటుపడాలని, ప్రతి కార్యకర్త సైనికుల్లా పని చేయాలని పిలుపునిచ్చారు. కష్టపడిన టీడీపీ శ్రేణులకు పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందన్నారు. రానున్నది టీడీపీ ప్రభుత్వమేనని మాజీ మంత్రి నారాయణ ఘంటాపథంగా ధీమావ్యక్తం చేశారు. అనంతరం చంద్రబాబునాయుడు మధ్యంతర బెయిల్ మంజూరు కావడం పట్ల గోమతినగర్‌లోని నారాయణ క్యాంప్ ఆఫీస్ ఎదుట భారీగా బాణాసంచా కాల్చి ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టీడీపీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. బాబు బెయిల్‌లో రాష్ట్రంలో ముందుగానే దీపావళి వచ్చిందన్నారు. వైసీపీ ప్రభుత్వం అరాచకాలు ఎక్కువ రోజులు చేయలేదని, త్వరలో ప్రజలు బుద్ధి చెబుతారని తెలిపారు. వైసీపీ ప్రభుత్వ తీరుపై వ్యాంగ్యాస్త్రాలు వేశారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ పరిశీలకులు షేక్ కరీముల్లా , నెల్లూరు నగర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మామిడాల మధు, మాజీ మున్సిపల్ చైర్మన్ తాళ్ళపాక అనురాధ, మాజీ జెడ్పిటిసి విజేత, ఉచ్చి భువనేశ్వర్ ప్రసాద్.టిడిపి ముఖ్య నేతలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఆంజనేయ స్వామి విగ్రహం ఏర్పాటు చేయాలి

**నాయుడుపేట ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** నాయుడుపేట పట్టణం లోని గాంధీ మందిరం సెంటర్లో ఆంజనేయస్వామి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని రెడ్డి కార్పొరేషన్ డైరెక్టర్ పాలూరు దశరథరామిరెడ్డి, నాయుడుపేట మున్సిపాలిటీ 24 వ వార్డు కౌన్సిలర్ దారా రవి లు అన్నారు. మంగళవారం వారు నాయుడుపేట మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావుకు వినతి పత్రం అందజేసి,గాంధీ మందిరం సెంటర్లో ఆంజనేయ స్వామి విగ్రహం ఏర్పాటు చేయాలని కోరారు. వారి వెంట మున్సిపల్ కౌన్సిలర్ కావేరి పాకం అశోక్ కుమార్,మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు భావన్,వైసిపి నాయకులు కావేరి పాకం భానుప్రసాద్, దొంతాల రాజశేఖర్రెడ్డి, కుంపటి శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

# శ్రీవారికి కార్తిక శోభ..!

- నెల మొత్తం శ్రీవారికి విశేష ఉత్సవాలు
- టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డి



**తిరుపతి బ్యూరో ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** ధర్మప్రచారంలో భాగంగా నవంబరు 20న తిరుపతి, 27న కర్నూలు, డిసెంబరు 4న వైజాగ్‌లో కార్తీక దీపోత్సవాలు నిర్వహిస్తామని, ఇందుకోసం విస్తృతంగా ఏర్పాట్లు చేపట్టాలని టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డి అధికారులను ఆదేశించారు. తిరుపతిలోని టీటీడీ పరిపాలన భవనంలో మంగళవారం ఈవో కార్తీక దీపోత్సవాల ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ దాతల సహకారంతో ఈ మూడు ప్రాంతాల్లో కార్తీక దీపోత్సవాలు నిర్వహిస్తామన్నారు. ఇందుకోసం ఆయా జిల్లా యంత్రాంగం, పోలీసు యంత్రాంగం సహకారం తీసుకోవాలని సూచించారు. తిరుమల శ్రీవారి ఆలయ ప్రధానార్చకులతో సంప్రదించి దీపోత్సవానికి అవసరమైన సామగ్రిని సిద్ధం చేసుకోవాలన్నారు. ఆకట్టుకునేలా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. దీపోత్సవ కార్యక్రమ సరళిపై సుదీర్ఘంగా చర్చించారు. ఎక్కువ మంది భక్తులు పాల్గొనేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమీక్షలో జెఈవోలు సదా భార్గవి, వీరబ్రహ్మం, ఎస్వీబీసీ సీఈవో షణ్ముఖ్ కుమార్, చీఫ్ ఇంజినీర్ నాగేశ్వరరావు ఇతర అధికారులు పాల్గొన్నారు.

-నవంబర్‌లో శ్రీవారికి విశేష ఉత్సవాలు

ప్రఖ్యాత పుణ్యక్షేత్రం తిరుమలలో నవంబర్ మొత్తంగా నిర్వహించబోయే విశేష ఉత్సవాల జాబితాను టీటీడీ అధికారులు విడుదల చేశారు. దీపావళి అస్థానం, వార్షిక పుష్పయాగం, కైశిక ద్వాదశి ఆస్థానం, కార్తీక పౌర్ణమి.. వంటి పర్వదినాలు ఉన్నాయి. నవంబర్ 9వ తేదీన మతత్రయ ఏకాదశితో ఈ విశేష ఉత్సవాల సందడి మొదలవుతుంది. నవంబర్ 11వ తేదీన మాస శివరాత్రి, 12వ తేదీన దీపావళి ఆస్థానం, 13వ తేదీన కేదారగౌరీ వ్రతం, 14వ తేదీన శ్రీ తిరుమలనంబి శాత్తుమొర ఉత్సవాలను నిర్వహించనున్నారు టీటీడీ అధికారులు. 15న భగనీ హస్త భోజనం, 16వ తేదీన శ్రీమనవాళ మహాముని శాత్తుమొరను ఘనంగా చేపడతారు. 17వ తేదీన నాగుల చవితి పండగను జరుపుతారు. అదే రోజున మలయప్ప స్వామివారు పెద్ద శేష వాహనంలో భక్తులను కటాక్షిస్తాడు. 18వ తేదీన శ్రీవారి వార్షిక పుష్పయాగానికి అంకురార్పణ చేస్తారు. 19న శ్రీవారి పుష్పయాగం, అత్రి మహర్షి వర్ష తిరునక్షత్రం, స్కంద షష్ఠి ఉత్సవాలను నిర్వహిస్తారు. 22వ తేదీన శ్రీ యాజ్ఞవల్క్య జయంతి, 23న ప్రబోధన ఏకాదశి, నవంబరు 24న కైశిక ద్వాదశి ఆస్థానం, అదే రోజున శ్రీ చక్రతీర్థ ముక్కోటి కార్యక్రమాలను చేపడతారు. 26వ తేదీన కార్తీక పౌర్ణమి. ఈ సందర్భంగా శ్రీవారి ఆలయాన్ని దీపాలతో అలంకరిస్తారు. 27వ తేదీన శ్రీ తిరుమంగై ఆళ్వార్ శాత్తుమొర ఉంటుంది. 28న శ్రీ తిరుప్పాణాళ్వార్ వర్ష తిరునక్షత్రంతో ఈ విశేష ఉత్సవాలు ముగుస్తాయి.

ప్రజాప్రశ్న
బుధవారం 1 నవంబర్ 2023

# రాష్ట్రంలో వైయస్ జగన్ దోపిడీ పరిపాలన



▶▶ చంద్రబాబుకు బెయిల్ మంజూరు కావడంతో సంబరాలు

▶▶ మాజీ శాసనసభ్యులు ఎస్ సి వి నాయుడు.

**శ్రీకాళహస్తి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** శ్రీకాళహస్తి నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు ఎస్సీవి నాయుడు ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడుకు హైకోర్టులో బెయిల్ మంజూరు కావడంతో తెలుగుదేశం పార్టీ నాయకులు. కార్యకర్తలు టపాకాయలు పేల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు ఎస్సీవి నా యుడు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైయస్సార్ పార్టీ అధికారం లోకి వచ్చిన తర్వాత అనేక అక్రమాలు. దౌర్జన్యాలు జరిగాయని. చంద్రబాబు నాయుడు ను అక్రమంగా అరెస్ట్ చేయడం చంద్రబాబు ఎంతవరకు సమంజసం అని తెలిపారు. చంద్రబాబు నాయుడు పరిపాలనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని. అన్ని వర్గాల ప్రజలు సంక్షేమ పథకాలతో తెలుగుదేశం పార్టీ పరిపాలనలో అభివృద్ధి చెందారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాబోయే ఆరు నెలల కాలంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం తద్యమని తెలిపారు. చంద్రబాబు నాయుడుకు బెయిల్ మంజూరు కావడంతో శ్రీకాళహస్తి పట్టణం ఎన్టీఆర్ విగ్రహం దగ్గర సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సీవి నాయుడు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎర్రసందనం. ఇసుక మాఫియా. మద్యం మాఫియా. మట్టి మాఫియా. గంజాయి మాఫియా. మైనింగ్ మాఫియా. భూమాపియా. ప్రభుత్వం భూములు కబ్జాలు. చెరువుల అక్రమాలు. దోచుకుంటూ కోట్ల రూపాయలు సంపాదిస్తున్నారు. ప్రజల ఆస్తుపోస్తులను కబ్జాలు చేస్తున్నారు. రాబోయే కాలంలో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని తెలిపారు. ఈ కార్యక్ర మంలో ఎస్ సి వి నాయుడు అనుచరులు తెలుగుదేశం పార్టీ నాయకులు. కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజారక్షణ భేరి సభను జయప్రదం చేయండి

▶▶ సీపీఎం నాయకులు

**నాయుడుపేట ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** నవంబర్ 15న విజయవాడలో జరిగే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జరిగే ప్రజారక్షణ భేరి సభను జయప్రదం చేయాలంటూ పార్టీ నాయకులు స్థానిక సుందర్ రామిరెడ్డి భవన్ నందు కరపత్రాలను విడుదల చేశారు అదేవిధంగా నవంబర్ 5న బస్సు యాత్ర నాయుడుపేట చేరుకుంటుందని తెలిపారు.ఈ సందర్భంగా సీపీఎం నేతలు శివ కవి ముకుందా, చాపల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్రాన్ని విడగొట్టి పదేళ్లు అవుతున్న విభజన చట్టం హామీలు ప్రత్యేక హెూదా విశాఖ రైల్వే జోన్ కడప ఉక్కు పరిశ్రమ పోలవరం జాతీయ ప్రాజెక్టు రాయలసీమ ఉత్తరాంధ్రకు ప్రత్యేక ప్యాకేజీ హామీలను అమలు చేయకపోవడం కేంద్రం లోని బిజేపీ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలనుమోసం చేయడమేనని అభిప్రాయపడ్డారు బిజెపి పాలనలో దేశవ్యాప్తంగా అస్తవ్యస్తంగా తయారైందని మణిపూర్ సంఘటన తెలియజేస్తుందన్నారు మరోవైపు కోట్ల మంది కార్మికులను హక్కులను కాలరాసే నాలుగు లేబర్ కోడ్ లు తీసుకొని రావడం , దేశీయ వ్యవసాయానికి, ప్రజా ఆహార భద్రతకు ముప్పు తెచ్చే నల్ల చట్టాలు తెచ్చింది అన్నారు రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం కార్పోరేట్ సేవలో తరిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు స్మార్ట్ మీటర్లు మోటార్లకు మీటర్లు పేరుతో, ఆస్తి పన్ను నుంచి



చెత్త పన్ను వరకు అన్ని వడ్డింపులతో ప్రజలపై భారాలు వేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు .వైసిపి పాలనలో ప్రజాస్వామ్యాన్ని కాల రాస్తున్నారన్నారు నిరసనలు తెలియజేయడానికి వీలు లేకుండా నిర్బంధాలు ముందస్తు అరెస్టులు బైండోవర్ కేసులు అక్రమమని తెలిపారు రాష్ట్రంలో సమగ్ర అభివృద్ధి కోసం నవంబర్ 15 జరిగే ప్రజా రక్షణ భేరి సభను అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని జయప్రదం కోరారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయుకురాలు చంద్రకళ, రజక వృత్తిదారుల సంఘం అధ్యక్షుడు పుట్టయ్య, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు

# ప్రజారోగ్యమే ధ్యేయంగా జగనన్న సురక్ష

▶▶ ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి

**నాయుడుపేట ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజారోగ్యమే ధ్యేయంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టే అమలు చేస్తున్నారని నాయుడుపేట ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి అన్నారు. నాయుడుపేట మండలంలోని పుదూరులో మంగళవారం ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందుతాయని తెలియజేశారు. ప్రజలు జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయుడుపేట ఎంపీడీవో శివప్రసాద్, పుదూరు సర్పంచి సుమతి, ఉప సర్పంచ్ పిల్లాసి మణి, కార్యదర్శి సిహెచ్ గోవిందయ్య, డాక్టర్లు జై సుమంత్, సాయి మోహన్ రూప, సుబ్బారావు, శంకరయ్య,మెడికల్ సూపర్వైజర్లు సిహెచ్ శివకుమారి, మేరీ



సుకన్య, వెంకట గోపాల్, ఎం ఎల్ హెచ్ పి సుప్రజ, ఆశా వర్కర్లు,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో శ్రీలంక మంత్రి



**శ్రీకాళహస్తి ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానానికి శ్రీలంక దేశం రాష్ట్ర గవర్నమెంట్ విఫ్ అండ్ హౌసింగ్ డెవలప్మెంట్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ మంత్రి ప్రసన్న ప్రసన్న రణధుంగ కుటుంబ సభ్యులతో శ్రీకాళహస్తి స్వామి దేవస్థానానికి విచ్చేశారు వారిని ఆలయ ఏ.ఈఓ సతీష్ మాలిక్ స్వాగతం పలికి శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి ప్రత్యేక దర్శనం చేయించారు. శ్రీ మృత్యుంజయ స్వామి సన్నిధానం వద్ద శేష వస్త్రంతో సత్కరించి శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో టెంపుల్ ఏ.ఈఓ సతీష్ మాలిక్, ఇన్స్పెక్టర్ సుదర్శన్, సుబ్రహ్మణ్యం, మరియు ఆలయ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## దొరస్వామి నాయుడు భౌతిక కాయానికి నివాళులర్పించిన

▶▶ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని



**చంద్రగిరి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** చంద్రగిరి నియోజకవర్గం రామచంద్రాపురం మండలం మాజీ ఎంపీపీ కేశవులు నాయుడు తండ్రి దొరస్వామి నాయుడు మృతి చెందిన విషయం నాయకులు ద్వారా తెలుసుకున్న చిత్తూరు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మరియు చంద్రగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని నాయకులతో కలిసి దొరస్వామి నాయుడు భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది .ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## నిజం గెలిచింది



**నాయుడుపేట ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై వైసీపీ ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టినప్పటికీ కోర్టులో ఆయనకు బెయిల్ రావడంతో నిజం గెలిచిందని మాజీ ఎంపీ, సూళ్లూరుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి నెలవల సుబ్రహ్మణ్యం అన్నారు. మంగళవారం చంద్రబాబు నాయుడు కు మధ్యంతర బెయిల్ రావడంతో నాయుడుపేట పట్టణంలో నెలవల సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా సంబరాలు జరుపుకున్నారు.గాంధీ మందిరం,గడియారం సెంటర్లలో బాణాసంచా పేల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నెలవల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఎలాంటి ఆధారాలు లేని అక్రమ కేసులు పెట్టి వైసిపి ప్రభుత్వం చంద్రబాబు నాయుడును ఇబ్బందులకు గురి చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయస్థానంలో చంద్రబాబు నాయుడుకు మధ్యంతర బెయిల్ మంజూరు కావడంతో ఆయన హర్షం వ్యక్తం చేశారు.ఇది శుభ సూచకమని,నిజం ఎప్పటికీ గెలుస్తుందని అన్నారు.చంద్రబాబు నాయుడు సుప్రీంకోర్టులో అప్లై చేసిన క్యాష్ పిటిషన్ లో కూడా నిజం గెలుస్తుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు.వైసిపి నాయకులు,మంత్రులు,ఎమ్మెల్యేలు మాట తీరు మార్చుకోవాలన్నారు.

ప్రజాప్రశ్న
బుధవారం 1 నవంబర్ 2023





# ఓజిలిలో టీడీపీ శ్రేణుల సంబరాలు

- ఓజిలి లోసంబరాలతో హోరెత్తిస్తున్న టీడీపీ శ్రేణులు
- బాణసంచా కాలుస్తూ, మిఠాయిలు పంచుకుంటూ...
- బాబు విడుదలతో ఓజిలి అంబరానంటిన సంబరాలు

తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబుకు హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేయడంతో ఓజిలి లో మంగళవారం మండల అధ్యక్షుడు విజయ్ కుమార్ నాయుడు ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణులు సంబరాల్లో మునిగిపోయాయి. మిఠాయిలు పంచుకుంటూ, బాణాసంచా పేలుస్తూ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు హర్షం వ్యక్తం చేస్తూ. టీడీపీ శ్రేణులు తమ సంతోషాన్నివ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా బాబు ఈజ్ బ్యాక్', 'నిజం గెలిచింది' సంతోషాలు వ్యక్తం చేశారు. సైకో పోవాలి సైకిల్ రావాలంటే నినాదాలు చేశారు.ధర్మాన్ని ఎంతోకాలం కటకటాల వెనుక దాచలేరు.న్యాయం చంద్రబాబువైపు.ఉందని. స్పష్టమవుతుంది.ఎన్నికలు ఎప్పుడు వచ్చిన జగన్ కు ఓటమి ఖాయం.చంద్రబాబు ఆరోగ్యం విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంచంద్రబాబు విడుదల కోసం కోట్లాది మంది ఎదురు చూస్తున్నారు అని తెదేపా నాయకులు అన్నారు.చంద్రబాబు అనుభవం రాష్ట్రా నికి అవసరం అంటూ ఆనందంతో ఒకరినొకరు మిఠాయిలు పంచుకుంటూ ఆనందం వ్యక్తం చేశారు.

**ఓజిలి ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** టీడీపీ అధినేత చంద్రబాబుకు మధ్యంతర బెయిల్ మంజూరైన నేపథ్యంలో ఓజిలి మండలం లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు విజయ్ కుమార్ నాయుడు ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు కార్యకర్తలు అభిమానులు, నాయకుల నడుమ భారీ కేకును కట్ చేసిమిఠాయిలు పంచుకుంటూ, బాణాసంచా పేలుస్తూ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు టీడీపీ శ్రేణులు , మంగళవారం సంబరాల్లో మునిగిపోయాయి. పెద్ద ఎత్తున నేతలు, కార్యకర్తలు అక్కడికి చేరుకుని బాణసంచా కాలుస్తూ బాస్ ఇస్ బ్యాక్ అంటూ హోరెత్తించారు.చంద్రబాబుపై పెట్టిన ఏ అక్రమ కేసూ నిలబడదని. బాబు కడిగిన ముత్యంలా వస్తారని సుప్రీంకోర్టులో ఈ కేసు నిలబడదని సత్యమే గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఓజిలి మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుంచి, పోలేరమ్మ గుడి దగ్గర టెంకాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బస్టాండ్ కూడలి వద్ద నాయకుల అభిమానులు కార్యకర్తలు బాణసంచా పేలుస్తూ మిఠాయిలు పంచుకొని బాబు విడుదలైన సంతోషంగా ఒకరినొకరు హత్తుకున్నా రు.చేసుకున్నారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ ఎప్పటికైనా న్యాయమే గెలుస్తుందని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి పాలకులు చేస్తున్న అరాచకాలను ప్రజలకు వివరిద్దామన్నారు. మహిళలు విద్యార్థులు ఉద్యోగస్తులు తో పాటు అన్ని వర్గాల వారు ఈ రాక్షస పాలనలో పీడింపబడి మార్పును కోరుతున్నారని తెలిపారు. ఇదేమిటి అని ప్రశ్నించిన వారిని దౌర్జన్యాలతో హింసించటం వైసిపి వారికి సరదా అయిపోయిందని విమర్శించారు. పాలన ముసుగులో వైసిపి వికృత శాష్టలతో క్రూరత్వం చూపిస్తూ పైశాచిక ఆనందం పొందుతూ వుందని ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అగ్గి నిప్పులాంటి నికార్సట్కన ప్రజా సేవకుడని, అలాంటి ప్రపంచ మేధావిని దోపిడీపై ప్రశ్నించినందుకు ఎలాంటి ఆధారాలు లేని కేసులో అక్రమంగా అరెస్టు చేసి 52 రోజులు పైగా జైలులో ఉంచిన సంఘటన చెప్పడానికే బాధాకరంగా ఉందన్నారు. గొడ్డలి పోటుతో బాబాయిని హత్య చేసిన కేసులో నిజాలను వెలికితీయటానికి ఢిల్లీ నుంచి వచ్చిన సిబిఐ అధికారులపైనే కేసులు పెట్టిన చరిత్ర హీనులు వైసీపీ వారిని చెప్పారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి ప్రపంచ దేశాలలో ఆంధ్రప్రదేశ్ ని చూసి నవ్వే పరిస్థితికి ముఖ్యమంత్రి జగన్ అండ్ కో వైసిపి నాయకులు రాష్ట్రాన్ని దిగజార్చరని దుయ్యబట్టారు. రాష్ట్రంలో తుగ్లక్ పాలన తుది దశకు చేరిందని, ప్రజలందరూ చైతన్యవంతులై 2024 ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ నీ గెలిపించి వైసిపికి బుద్ధి చెప్పడం కోసం ఎదురుచూస్తున్నారన్నారు. క్రమశిక్షణ కలిగిన టిడిపి శ్రేణుల ముందు వైసీపీ ఆటలు ఇంకా సాగవని వారు తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు విజయ్ కుమార్ నాయుడు, ఉపాధ్యక్షులు దువ్వూరు శ్రీనివాసులు రెడ్డి, మహిళా అధ్యక్షురాలు పవిత్ర రెడ్డి, ప్రధాన కార్యదర్శి దాసరి నిరంజన్, కంకణాల సత్య వరప్రసాద్ నాయుడు, ముస్లిం మైనార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ ఖలీల్, తిరుపతి పార్లమెంట్ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి పాడి వెంకటసుబ్బయ్య, సుబ్రహ్మణ్యం రాజు, మోహన్ రాజు, శంకర్ రాజు,సుధాకర్ రెడ్డి, గోపాల్ రెడ్డి, శ్యామ్ రెడ్డి,జయ చంద్రారెడ్డి , టి. కృష్ణారెడ్డి,ప్రభాకర్ నాయుడు, వి.రాజేష్ , అనీల్,కోటి, వి.కోటి,ఓజిలి వెంకటయ్య, వేణు, రఫీ, సుష్మంత్ కుమార్, ఓజిలి నవీన్,ఈశ్వరయ్య, కస్తూరయ్య, పాడి వెంకటస్వామి రమణయ్య, ఎస్కే హాది, శ్రీనివాసులు రెడ్డి,వి.రాజా,చెంచయ్య ,పెంచలయ్య ,సిద్దపరెడ్డి చెంచయ్య,నన్నూరు రాగయ్య, గోవింద నాగరాజు , సుబ్రహ్మణ్యం ,ఓజిలి.పెంచలయ్య,పి .మీరయ్య,శ్రవణ్ .కుమార్,రామచంద్రయ్య, బాబి, యుగంధర్, నాని, తెదేపా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.












